విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బద్దివోలు వెంకన్నపాలెం రోడ్డుకు మోక్షం ఎప్పుడో?

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం బద్దివోలు వెంకన్నపాలెం రోడ్డు కు మోక్షం ఎప్పుడు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ రోడ్డు మార్గంలో ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తోందంటూ వాహన చోదకులు ఆరోపణలు చేస్తున్నారు .ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు పాదచార్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వాపోతున్నారు. వర్షాల సమయాల్లో గుంతల్లో వర్షపునీరు నిలిచి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆరోపిస్తున్నారు .రోడ్డు పొడవునా గుంట మిట్ట గుంతల మయంగా మారిందంటూ విమర్శలు చేస్తున్నారు. నిత్యం భారీ వాహనాలు తిరిగి ఈ మార్గం గుండా గుంతలు ఏర్పడడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఐదు గ్రామాలకు వెళ్లే ఈ రోడ్డు అధ్వానంగా దర్శనమిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడంటూ విమర్శలు చేస్తున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల మండలం లో అక్కంపేట వీరంపల్లి అధ్వానంగా వుండడంతో తాత్కాలికంగా మరమ్మతులు చేసిన విషయం తెలిసిందే. బద్దివోలు రోడ్డును కూడా మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరు తున్నారు. బద్దివోలు రోడ్డు ప్రారంభం నుండి కట్టుపల్లి వరకు అడుగడుగున గుంతలు ఏర్పడి నెలలు గడుస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి బద్దివోలు రోడ్డు కు మోక్షం కలిగించాలని పలువురు కోరుతున్నారు.

యువతకు దిశా నిర్దేశం చేసిన మహనీయులు వివేకానంద

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: యువతకు దిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయులు వివేకానంద అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ కొనియాడారు. గురువారం మధ్యాహ్నం యువజన సర్వీసుల శాఖ నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, నగర మేయర్ పొట్లూరి స్రవంతి స్వామివివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప ఉపన్యా సకులని తన ప్రసంగంతో ఎలాంటి వారినైనా ఇట్టే కట్టిపడేసే చాతుర్యం కలవారున్నారు. ఆ మహనీయుల త్యాగా లను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. రాష్ట్రస్థాయి యువజన పోటీలలో నెగ్గిన నల్గురు విజేతలకు అభినందనలు తెలుపుతున్నా నన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాద్ మాట్లాడుతూ దేశ భవిత యువత చేతిలో ఉందని, వారి శక్తి సామర్థ్యా లను సమాజాభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ స్వామి వివేకా నంద యువతకు మార్గదర్శకులని వారి ప్రసంగాలు యువతను మంచి స్థాయిలో నిలబెడతాయన్నారు. వారు చూపిన మార్గంలో నేటి యువత పయనించి ఉన్నత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. జాతీయ యువ జన దినోత్సవం సందర్భంగా యువతకు శుభాకాంక్షలు తెలుపు తున్నానన్నారు. సెట్నెల్ సీఈవో పుల్లయ్య మాట్లా డుతూ రాష్ట్రస్థాయిలో జరిగిన యువజన ఉత్సవాలలో జిల్లా నుంచి కూచిపూడి లో సిహెచ్ శరణ్య రెడ్డి, కథక్ లో కె త్రిపుర నికిత ప్రథమ స్థానంలో నిలిచారని వీణ వాయిద్యం లో ఆర్. గిరిజ, ఫ్యాన్సీ వేషధారణలో బి. మషీర తృతీయ స్థానాల్లో నిలిచారన్నారు. వారిలో శరణ్య రెడ్డి, ఆర్ గిరిజ కర్ణాటక రాష్ట్రం ధార్వాడ్లో జరిగిన జాతీయస్థాయి పోటీలకు వెళ్లారన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో నెగ్గిన కే త్రిపుర నికిత పి.మషిరాలను ప్రశంసా పత్రం జ్ఞాపికలు, శాలువాలతో జడ్పీ చైర్పర్సన్, సంయుక్త కలెక్టర్, నగర మేయర్ ఘనంగా సత్కరించి అభినందిం చారు. జిల్లా స్థాయిలో గత నవంబర్ మాసంలోజరిగిన యువజన ఉత్సవాల్లో నెగ్గిన యువతకు, ఈనెల 6,7 తేదీలలో వివిధ రంగాలలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను జిల్లా పరిషత్ చైర్పర్సన్, సంయుక్త కలెక్టర్, నగర మేయర్ అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సెట్నెల్ సీఈవో పుల్లయ్య, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మహేంద్ర రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఎల్డీఎం శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ పలువురు విద్యార్థిని విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వివేకానంద యువతకు స్ఫూర్తి

- రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర - కావలి : స్వామి వివేకానంద యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తారని విశ్రాంత అధ్యాపకురాలు మదురాంతకం నళిని పేర్కొన్నారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా గురువారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత నిర్వీర్యమైన భారతీయ యువతను స్వామి వివేకానంద మేల్కొలిపి, భారతీయ సంస్కృతి విశిష్టతను ప్రపంచానికి చాటారని అన్నారు. అలనాటి స్వాతంత్ర్య సమరయోధులకు వివేకానంద బోధనలు స్ఫూర్తి దాయకంగా నిలిచాయని అన్నారు. రెడ్ క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి మాట్లాడుతూ దీనజనులు, రోగులు, నిరాధారులు, నిరాశ్రయులను సేవిస్తే నారాయణుని సేవించినట్లేనని, ధరిద్ర దేవోభవ అని ప్రకటించిన వివేకానంద స్ఫూర్తిని యువత కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, ఏవి హనుమకుమార్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, లోకేశ్వరరెడ్డి, యం. జమున, యన్ ప్రణీత్ టీం సేవియర్స్, లైఫ్స్ బ్లడ్ వరల్డ్, అమ్మ సేవా ఫౌండేషన్, కలాం ట్రస్ట్, తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కావలి : యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గ దర్శకుడు, భారత దేశ ఖ్యాతిని, సంస్కృతి సాంప్రదాయాల విలువలను ప్రపంచంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఆదర్శవంతుడు స్వామి వివేకానంద అని రెడ్ క్రాస్ జిల్లా వైస్ ఛైర్మెన్, డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పేర్కొన్నారు. గురువారం డిబియస్ కళాశాల ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలదండ సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ నాయుడు మాట్లాడుతూ మరికొన్ని శతాబ్దాల పాటు యువతకు వివేకానందుని స్ఫూర్తి కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబియస్ కళాశాల ప్రిన్సిపాల్ టీ.వి.రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమేష్ బాబు, రెడ్ క్రాస్ ఛైర్మెన్ డి.రవిప్రకాష్, అధ్యాపకురాలు శ్రీలత వివేకానందుని సందేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి..

వామ పక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రత్యేక హోదా విభజన చట్టంలోని హామీలను అమలు చేయా లని జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయా లని వామపక్ష విద్యార్థు యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నెల్లూరు సీపీఐ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జనవరి 20వ తేదీ హిందూపురం నుండి ఫిబ్రవరి 4వ తేదీ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు ఈ బస్సు యాత్ర జరుగు తుంద న్నారు. ఈనెల 24వ తేదీన నెల్లూరు సిటీలో బహిరంగ సభ జరుగు తుందని, ఈ సభను జయప్రదం చేయాలని జిల్లాలోని విద్యార్థులు యువ కులు ప్రజాతంత్ర నాయకులను కోరు తున్నామన్నారు. దేశంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత దేశం సర్వనాశనమైందని, ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పిన మోడీ ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ కు మోసం చేశాడన్నారు. టీడీపీ, బిజెపి, జనసేన, వైసీపీ లాంటి పార్టీలు ఎన్నికల అప్పుడు అబద్దాలు మాటలు చెప్పి ప్రజల వద్ద ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత కేంద్ర మోడీకి బానిస లాగా తయారయ్యారని, ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్య పోవాలంటే, ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రత్యేక హోదా చాలా అవసరం అన్నారు. అందువల్ల వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు ఈ బస్సు యాత్రను ప్రారంభించాయని, ఈ బస్సు యాత్రలో రాష్ట్ర నాయకులు, కేంద్ర నాయకులు పాల్గొంటారన్నారు. మోడీ మెడలు వంచే వరకు ప్రత్యేక హోదా సాధించేవరకు ఈ యాత్ర కొనసాగు తుం దన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నెల్లూరు జిల్లా అధ్యక్షులు సునీల్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కెషరీఫ్, పీడిఎస్‌యు నగర అధ్యక్షులు ఎస్కె షారుక్, నాయకులు మధు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ జగదీష్ బాబు కు మంత్రి కాకాణి పరామర్శ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల సీనియర్ జర్నలిస్ట్ జగదీష్ బాబుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల ఆయన సోదరి గౌరిపార్వతి గుండెపోటుతో చనిపోయింది. ఈ విషయం తెలుసుకొన్న మనుబోలు లో జగదీష్ బాబు ను ఆయన నివాసంలో కలసి పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మాజీ ఉప రాష్ట్రపతి తో అజీజ్ భేటీ..

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ వెంకటా చలంలోని అక్షరా విద్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. వారితో పాటు మాజీ కార్పొరేటర్ దొడ్డపనేని రాజా నాయుడు ఉన్నారు.

వ్యవసాయ అధికారుల అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ అధికారుల అసోసియేషన్ వారి నూతన సంవత్సర డైరీని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాల భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు పాల్గొన్నారు.

వైసీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వెంకటాచలంలో సభకు వెళ్లే ముందు, భారీ ర్యాలీ నిర్వహించగా నూతనంగా వైసీపీలో నాయకులు, కార్యకర్తలు. చేరారు. కాంగ్రెస్‌లో అనేక సంవత్సరాలుగా పనిచేసి, తదనంతర పరిణామాలతో, టీడీపీలో చేరి, అన్ని విధాలా నష్టపోయామని పశ్చాత్తాపంతో, పాత కాంగ్రెస్ వాదులమైన తాము సమిష్టిగా నిర్ణయం తీసుకొని, తిరిగి వైసీపీలో చేరుతున్నామని నాయకులు, కార్యకర్తలు ప్రకటించారు. సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, వడ్డిపాళెం గ్రామం నుండి తురకా పెంచలయ్య, హరిబాబు, శీనయ్య,ఉప్పు అంకయ్య, మాజీ ఎంపిటిసి ఉప్పువెంకటేశ్వర్లు, జామాల సునీల్, తదితరులకు చెందిన 100 కుటుంబాలు మండల వెంకట శేషయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిని వీడి వైసీపీలో చేరారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ తిరుగులేని శక్తిగా తయారైందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి గతంలో వచ్చిన మెజారిటీ కన్నా, నాలుగు రెట్లు అధికంగా రావడం ఖాయం అన్నారు. పార్టీలో చేరడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ జయప్రదం చేసిన నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

షటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహించే షటిల్ టోర్నమెంట్ ను కావలి నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి సుబ్బా నాయుడు గురువారం ప్రారంభించారు. జేబీఎస్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ షటిల్ టోర్నమెంట్స్ లో మత్స్యకారులు పాల్గొనడం ఆనందంగా ఉందని, మత్స్యకారుల అభివృద్ధికి ఏ అవసరం వచ్చిన ముందు ఉంటానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం కాసేపు సరదాగా వారితో షటిల్ ఆడారు. ఆటల పోటీలను వీక్షించిన అనంతరం ఆయన చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పార్టీ ముఖ్య నాయకులు చంచంగారి శ్రీనివాసులు, వాయిల శ్రీనుబాబు, వాయిల శ్రీనివాసులు, సోమయ్యగారి రమణ, మీసాల మల్లికార్జున, వాయిల నాగరాజు, వాయిల కనకయ్య, జేబీఎస్ టీం సభ్యులు జయరాం, భాస్కర్, శ్రీను, కాటంగారి ప్రసాదు, మోర్ల సురేష్ గౌడ్ తదితర గ్రామ పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అపస్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి

విశాలాంధ్ర - కావలి : అపస్ ఆధ్వర్యంలో కావలి పట్టణంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద పార్క్ లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వివేకానంద యువతకు ఆదర్శమని ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడుచుకోవాలని అపస్ కావలి డివిజన్ కన్వీనర్ టీ. మాల్యాద్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాధయ్య, కలిగిరి, కొండాపురం జలదంకి, కావలి అపస్ బాధ్యులు పాల్గొన్నారు. వివేకానంద సాహిత్యాన్ని ప్రభాకర్ అందరికీ అందజేశారు.

మాజీ ఎంపీటీసీ కి నివాళులు అర్పించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : దగదర్తి మండలం బోడగుడిపాడు గ్రామ సర్పంచ్ బొలిగర్ల వెంకటరత్నం భార్య, మాజీ ఎంపీటీసీ బుజ్జమ్మ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, పార్టీ ముఖ్య నాయకులు తాళ్లూరు సుధాకర్ నాయుడు, టి మోహనరావు, మల్లికార్జున, పి శ్రీహరి యాదవ్, బత్తల హజరత్తయ్య, నేలపాటి సుబ్బానాయుడు, చల్లా అశోక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : విశాలాంధ్ర క్యాలండర్ ను కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ పత్రిక పేద, బడుగు, బలహీన, కార్మిక, శ్రామిక వర్గాల సమస్యలను వెలుగులోనికి తీసుకురావడంలో, అధికారుల ముందుకు తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు, జిల్లా నేత యేగూరి చంద్రశేఖర్, గొట్టిపాటి రాము పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం: ఎంపిడిఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలో ని అమ్మపాలెం పంచాయతీ పరిధిలోని బంగారక్కపాలెం, అమ్మపాలెం గ్రామాలలో శుక్రవారం ఉదయం 8.30గంటలకు "గడప గడపకు మన ప్రభుత్వం" నిర్వహిస్తామని ఎంపీడీఓ రఫిక్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8.30 గంటలకు బంగారక్కపాలెం గ్రామంలో ప్రారంభమయ్యే ఈ కార్యాక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి హాజరవుతారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పరంగా ఇప్పటివరకు వారు పొందిన సంక్షేమ పథకాలను చదివి వినిపిస్తూ, పొందిన పథకాల బుక్ లెట్ ను లబ్దిదారులకు అందించి, సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టనున్నారని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో తప్పకుండా హాజరు కావాలన్నారు. ఎవ్వరికి ఎలాంటి సెలవులు, మినహాయింపు లేదని అన్నారు. ఈ కార్యక్ర మానికి జెడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు.

వైద్య రంగంలో ధ్రువతార..

- దివ్య ఔషధ అన్వేషణ శాలి డాక్టర్ ఎల్లాప్రగడ
- డా.పి.చైతన్య కుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైద్య రంగంలో ధ్రువతార, దివ్యౌషధ అన్వేషణాశీలి యల్లాప్రగడ సుబ్బారావు అని ప్రముఖ సర్జన్ డా.పి. చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. డా.సుబ్బారావు 128 వ జయంతి సందర్భముగా గురువారం పొగతోటలోని పివిర్ హాస్పిటల్ సమావేశ మందిరంలో పీయంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ అధ్యక్షతన డా.సుబ్బారావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా డా.చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ డా. యల్లాప్రగడ సుబ్బారావు భారతదేశానికి చెందిన వైద్యశాస్త్రజ్ఞులలో చాలా ప్రసిద్ధి చెందిన వ్యక్తి అని, ఏషియన్ లూయి ప్రాశ్చర్ గా ప్రసిద్ధికెక్కిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డా.సుబ్బారావు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో 1895 జనవరి 12 న పుట్టి పెరిగి, మద్రాసులో వైద్య విద్యను అభ్యసించి, అమెరికాలో ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో డాక్టర్ పొంది, మానవజాతి భవితవ్యానికి, వారిని రోగ విముక్తులను చేయడానికి తన అనన్య సామాన్య ప్రతిభా పాటవంతో ప్రపంచ ప్రసిద్ధి చెందారు. లీడర్లీ ప్రయోగ శాలలో వైద్య బృందం నాయకులకు పోలిక్ ఆమ్లం యొక్క నిజస్వరూపాన్ని కనుగొన్న వ్యక్తి, అనీమియా అను రక్తహీనత వల్ల కలిగే వ్యాధి నిర్మూలనకు ఫోలిక్ యాసిడ్, క్షయరోగ నివారణకు ఐసోనికోని నికాసిడ్ హైడ్రాక్సైడ్ మందులను, బోదకాలు టైఫాయిడ్ వ్యాధులకు పూర్తిగా నిర్మూలనకు, బోదకాలు నివార ణకు హెట్రాజన్, టెట్రాసైక్లిన్ వంటి మందులను మానవజాతి రోగాలనుండి కాపాడుటకు అహర్నిశలు కృషిచేసిన మహనీ యులు ఎల్లాప్రగడ అని, వైద్యరంగంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన్ని స్మరించుకోవాలని అన్నారు. అనంతరం పీఎంపీలు డా.చైతన్య కుమార్ రెడ్డి కి శాలువా కప్పి, పూల మొక్కను ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డా.పి.వినీల రెడ్డి, డా.పి.అమర్నాథ్ రెడ్డి, పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, జి.శేషయ్య, సి.వీరయ్య, యు.రామదాసు, డి. శ్రీనివాసులు, పియంపిలు పాల్గొన్నారు.

టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కావలి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కావలి తాలూకా యూనిట్ 2023 టేబుల్ క్యాలెండర్ ని పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కావలి యూనిట్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ డి.ప్రసాద్, జలదంకి ఎంపీడీవో ఎస్.శ్రీధర్ బాబు, డాక్టర్ సిహెచ్ శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కావలి తాలూకా యూనిట్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ సుకుమార్ బాబు, లిల్లీ కుమారి, రత్నాకర్, సతీష్, జాయింట్ సెక్రెటరీలు శ్రీహరిబాబు, రమేష్ నాయుడు, రాధాకుమారి, బేబీ, ట్రెజరర్ బి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

మాచిరెడ్డి మాటల వ్యక్తి కాదు.. చేతల వ్యక్తి

- క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర -మనుబోలు: శ్రీ సేవా నాథం ట్రస్ట్ అధ్యక్షు లు అధ్యక్షులు మాచి రెడ్డి శ్రీనివాసరెడ్డి మాట ల వ్యక్తి కాదు చేతల వ్యక్తి అని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రశంసించారు. మండల కేంద్రమైన మనుబోలు హైస్కూల్లో మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి టోర్నమెంటును వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఖ్యాతి పొందిన స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ఆయన జయంతి సందర్భంగా మనుబోలు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారం భించడం అభినందనీయం అన్నారు. కొంతమంది మాటలు ప్రేమగా అభిమానంగా చెబుతారని కానీ శ్రీనివాసరెడ్డి ఏ పని తలపెట్టినా చేతల్లో చేసి చూపించే యువకుడని మండల వ్యాప్తంగా తమ చేతుల మీదుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తెలి పారు. తనకున్నంతలో సేవ చేయాలని ఉద్దేశం ఉన్న వ్యక్తిని ప్రతి ఒక్కరు ప్రోత్స హించాలన్నారు. మండలంలో జన్మించిన వ్యక్తిగా ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అలాంటి వ్యక్తి వుండడం మనుబోలు ప్రజలకు దొరకడం అదృష్టం అని అన్నారు. మాచిరెడ్డి సేవలను ప్రశంసలు కురిపించారు. క్రీడలలో యువకులు గెలుపు ఓటమిలు సహజమేనని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మాట్లా డుతూ తాము పిలవగానే క్రికెట్ పోటీలు ప్రారంభానికి విచ్చేసిన మంత్రి కాకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రారం భోత్సవం కు వచ్చిన మంత్రి కాకాణికు కు శాలువా బోకే ఇచ్చి శాలువా కప్పి ఆహ్వానం పలికారు. అంతకు ముందు ఎస్ వి యూనివర్సిటీ సీఈవో వంశీ కృష్ణ, కోడూరు కల్పలత శ్రీనాథ్ రెడ్డి మనుబోలు మండల వ్యాప్తంగా చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ట్రోఫీని ఆవిష్కరించి క్రికెట్ పోటీలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీరా రెడ్డి, మునిగిరేష్ ఎంపీపీ వజ్రమ్మ మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఆదినారాయణ, మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, శశి కుమార్ రెడ్డి, దువ్వూరు సుధాకర్ రెడ్డి, మహేంద్ర వర్మ, కాగితాలపూర్ సర్పంచ్ ఏడుకొండలు, సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్ ,విజయ్ రెడ్డి, మాచిరెడ్డి టీం భార్గవ్, మహేందర్ రెడ్డి ,లాజర్, గిరి ప్రచురించిన ప్రేమ్, అధికారులు తహశీల్దారు సుధీర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ,హౌసింగ్ ఎఇ రవికుమార్, డిఈ చంద్రశేఖర్ ,ఏ ఈ లు కార్తీక్, రవికుమార్ ,అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా గ్రామ సర్పంచ్

- సొంత నిధులతో కంపచెట్లు తొలగింపు
- కృతజ్ఞతలు తెలిపిన రైతులు

విశాలాంధ్ర-మర్రిపాడు: మనకు గుప్పెడు మెతుకు లు నోటిలోకి వెళ్తున్నాయంటే ఆ పుణ్యం మొత్తం అన్నదాతలకే దక్కుతుంది... మనకు అన్నం పెట్టే అన్నదాతలకు సమస్యలు తీర్చేందుకు మనం కూడా ఏదో ఒకటి చేయాలనే ఒక దృఢ సంకల్పంతో...ఒక అడుగు ముందుకు వేశారు చిలకపాడు సర్పంచ్ వైసిపి నాయకులు సిద్ధం రెడ్డి రమా మోహన్ రెడ్డి.. కొన్ని సంవత్సరాల నుండి శెట్టిసముద్రం పొలాలలోకి వెళు ్ళటకు బాట సరిలేక అన్నదాతలు నానా తంటాలు పడుతున్న నేపథ్యం లో.. చిలకపాడు సర్పంచ్ సిద్ధం రెడ్డి రమా మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సత్వరమే పరిష్కార మార్గ దిశగా రైతులు గ్రామస్తులు అడిగిం దే తనువుగా సొంత నిధులతో లక్ష రూపాయల పై చిలుకు ఖర్చు వెచ్చించి పొలాలకు పోవు బాటకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను, రోడ్డు మరమ్మతులు చేయించారు.రైతులకు అండ గా నిలబ డటంతో సిద్ధం రెడ్డి రమా మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్త పరిచారు.ఈ సందర్భం గా సిద్ధం రెడ్డి రమా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేయగలు గుతున్నామని. వారి ప్రోత్సాహంతోనే మేము ఈ ప్రజా సేవ చేస్తున్నామని మాకు ఎల్లవేళలా ఎమ్మెల్యే విక్రం రెడ్డి, రాజ మోహన్ రెడ్డి ఆశీస్సులతో గ్రామం లోని ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దుద్దుగుంట రవి కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోడు చిరు వ్యాపారులు.. సంప్రదాయ చేతివృత్తుల వారికి అండ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నిరుపేదలైన చిరు వ్యాపారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారికి అండగా వుంటూ, వారికి ఉపాధికి ఊతమిస్తూ వారు స్వావలంబన సాధించేలా జగనన్న తోడు పథకం ద్వారా ఒక్కొక్కరికి ఏటా 10 వేల రూపాయలు చొప్పున వడ్డీ లేని రుణం అందచేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. జగనన్న తోడు పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 3.95 లక్షల మంది చిరు వ్యాపారస్తులకు 10 వేల రూపాయల చొప్పున బ్యాంకులు కొత్తగా మంజూరు చేసిన రూ.395 కోట్ల వడ్డీ లేని రుణాలను, గత 6 నెలలకు సంబంధించి రూ.15.17 కోట్ల వడ్డీ రీయింబర్సుమెంట్ ను బుధవారం ఉదయం తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ లోని తిక్కన భవన ప్రాంగణం నుండి కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, శాసన మండలి సభ్యులు బల్లి కల్యాణ్ చక్రవర్తి, ముస్లీం సంచార జాతుల కార్పొరేషన్ చైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా, డి.ఆర్.డి.ఎ పిడి సాంబశివారెడ్డి, మెప్మా పీడీ రవీంద్ర, జగనన్న తోడు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, శాసన మండలి సభ్యులు బల్లి కల్యాణ్ చక్రవర్తి, ముస్లీం సంచార జాతుల కార్పొరేషన్ చైర్ పర్సన్ సయ్యద్ ఆసిఫా లతో కలసి జగనన్న తోడు పథకం కింద జిల్లా లోని 19,093 మంది జగనన్న తోడు లబ్ధిదారులకు 19.09 కోట్ల రూపాయల మెగా చెక్కును, జిల్లాలోని 30,743 మంది జగనన్న తోడు లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్సుమెంటు కింద 58.80 లక్షల రూపాయలు మెగా చెక్కును అందచేశారు.జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల కార్యక్రమం ద్వారా అన్నీ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో జగనన్న తోడు పథకం కింద మొత్తం 6 విడతల్లో 1,39,999 మందికి ఒక్కొక్కరికి 10 వేల రూపాయల వంతున మొత్తం 139.99 కోట్ల రూపాయలు చిరు వ్యాపారస్తులకు వడ్డీ లేని రుణాలను ఇచ్చామన్నరు. ఈ రోజు జగనన్న తోడు పథకం కింద 6వ విడత కింద జిల్లాలో మొత్తం 19,093 మంది పేద చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల చొప్పున 19.09 కోట్ల రూపాయలు రుణ సహాయాన్ని అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

తెలిపారు. సకాలంలో తీసుకున్న రుణం చెల్లించిన 30,743 మంది జగనన్న తోడు లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్సుమెంట్ కింద 58.80 లక్షల రూపాయలు చెల్లిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అర్హులైన చిరు వ్యాపారస్తులను గుర్తించి ఈ పథకం అమలుకు సహకరించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తీసుకున్న రుణాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఈ సందర్భంగా లబ్దిదారులకు సూ చించారు.

దేశ సమైక్యతను కాపాడటంలో యువత భాగస్వాములు కావాలి: మాజీ ఉపరాష్ట్రపతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: దేశం భవిష్యత్ యువత మీద ఆధారపడి వుందని, దేశ సమైక్యతను, సౌభ్రాతృత్వాన్ని కాపా డటంలో యువత భాగస్వాములు కావాలని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపు నిచ్చారు. స్వామి వివేకా నంద 160వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినో త్స వాన్ని పురస్కరించుకుని గురువారం వెంకటా చలంలోని అక్షర విద్యాలయంలో ఆయన స్వామి వివేకానంద విగ్రహానికి, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్షర విద్యాలయం విద్యార్థులను ఉద్దేశించి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత మీద ఆధారపడి వుందన్నారు. దేశ సమైక్య తను, సౌభ్రాతృత్వాన్ని కాపాడటంలో యువత భాగస్వాములు కావాలన్నారు. తత్వవేత్త, దేశభక్తి పరాయణుడు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆ మహనీ యుని చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అందులో భాగంగా నేడు మనమంతా జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు స్వామి వివేకానందకి ఘనమైన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, ప్రతి ఒక్కరూ జాగృతమై లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్యం సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని స్వామి వివేకానంద పిలుపు నిచ్చారని, ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని స్వామి వివేకానంద సూక్తులను గుర్తు పెట్టుకొని జీవితంలో ఆచరించాలని తెలిపారు. నేడు యువత పాశ్చాత్య వ్యామోహం, సినిమా, టీవి రంగంలో వస్తున్న మార్పుల పట్ల ఆకర్షితులై పెడదోవ పడుతు న్నా రన్నారు. మనమంతా భారతీయులం, జన్మనిచ్చిన తల్లిని, జన్మ భూమిని, మాతృ భాషను, మాతృ దేశాన్ని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. మన భవిష్యత్ మన నడవడికపై ఆధారపడి వుంటుందని, నేడు విద్యార్థులు టీవీలకు, సెల్ ఫోన్లకు దూరంగా వుండాలని వెంకయ్య నాయుడు విద్యార్థులకు సూచించారు. చదువు చెప్పిన గురువును ఎప్పుడు మర్చిపోకూడదన్నారు. పెద్దలను, సమాజం లో ప్రతి ఒక్కరినీ గౌరవిం చాలన్నారు. భారతీయ సంస్కృతిని, మన దేశ ఆధ్యాత్మిక సంపద గొప్పతనాన్ని, సనాతన ధర్మం గురించి చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని, వారి జీవితాన్ని పాఠంగా ప్రతిఒక్కరూ చదువుకొని వారి స్ఫూర్తితో ముందుకు పోవాలన్నారు. ఈ సందర్భంగా అక్షర విద్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలను ఆయన ఎంతగానో ఆసక్తిగా తిలకించారు. అనంతరం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాల్లో, భోగి మంట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య నాయుడు సతీమణి ఉషమ్మ, అక్షర విద్యాలయం అకడమిక్ డైరెక్టర్ కుముద, ప్రిన్సిపాల్ ప్రియా జాకబ్, అక్షర విద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే గడప గడపకుమన ప్రభుత్వం' లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నెల్లూరు: ప్రజా సంక్షేమ మే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం వంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిం దని, ఇప్పటికే ఈ కార్యక్రమం ఎంతో ప్రజాదరణ పొందినదని స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గుడ్లూరు మండలంలోని మొగుళ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో గడప గడపకు తిరుగుతూ, ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను వివరిస్తూ, ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు ప్రతి గడపకు అందిన సంక్షేమ పథకాలను చదివి వినిపిస్తూ, దరఖాస్తు చేసుకొని రాని పథకాలు ఏమన్నా ఉన్నాయా అని అడుగుతూ, పింఛను సమయానికి ఇంటికి వచ్చి ఇస్తున్నారా అని అడుగుతూ ముందుకు సాగారు. సంక్షేమ పథకాలు పొందిన తీరుపై అధికులు సంతృప్తి వ్యక్తం చేయగా, పొలం ఆన్ లైన్, పింఛన్, రైతు భరోసా , వంటివి రావడంలేదని అతి కొద్ది మంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు సమక్షంలో అక్కడికక్కడే సమస్య పరిష్కారానికి ఆయన పూనుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతం మూడేళ్లలోనే అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తూ , అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలను గడప గడపకు చేరుస్తూ, రాష్ట్ర ప్రజలకోసం సీఎం ఎంతగానో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరి కనకారావు , మండల కన్వీనర్ కాపులూరి కృష్ణ, ఎంపీపీ పులి రమేష్, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరెడ్డి, ఎస్సై ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రమేష్, మెడికల్ ఆఫీసర్ మారుతీరావు, పంచాయతీరాజ్ ఏఈ ఇమ్మానుయేలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ రాజశేఖర్, ఏపీఓ కె.వినయ్ , వ్యవసాయ అధికారి రవి కుమార్, ఏపీఎం అశోక్, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ సూరే పద్మావతి, వివిధ గ్రామాల సర్పంచులు, వైసీపీ నాయకులు , సెక్రటరీలు పరసు మహేష్ , తిరువీధుల జగన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సజ్జల రామకృష్ణారెడ్డికి ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విజయవాడ లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృ ష్ణారెడ్డి తో మర్యాద పూర్వకంగా గురువారం భేటీ అయ్యా రు. ఈ సంద ర్భం గా సజ్జల రామకృ ష్ణారెడ్డి ని శాలువా తో ఆత్మీయంగా సత్కరించారు. సేవాదళ్ కార్యక్ర మాలకు సంబం ధిం చి సజ్జల రామకృష్ణా రెడ్డి పలు సూచనలు జారీ చేశారు.

నారా లోకేష్‌ని కలిసిన ఇంటూరి నాగేశ్వరరావు
సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంస

విశాలాంధ్ర - నెల్లూరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్‌ని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఉదయం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల కందుకూరులో పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాట, పోలీసుల వైఫల్యాన్ని లోకేష్‌కి వివరించారు. సుమారు 40 వేల మంది తరలివస్తారని ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ, సరైన బందోబస్తు ఏర్పాటు చేయకపోవడం వల్లే దుర్ఘటన జరిగిందని తెలిపారు. ఊహించి నట్టుగానే, జగన్మోహన్ రెడ్డి చేతకాని పరిపాలనతో ఇబ్బందులు పడుతున్న వారంతా వేల సంఖ్యలో స్వచ్ఛందంగా తరలిరావడంతోనే అనుకోకుండా ప్రమాదం జరిగిందన్నారు. తొక్కిసలాటలో 8 మంది కార్యకర్తలు చనిపోగా, నారా చంద్రబాబునాయుడు వారందరి ఇళ్లకు స్వయంగా వెళ్లి నివాళులర్పించడం, కుటుంబ సభ్యులను ఓదార్చడంతోపాటు ఆర్థిక సహాయం అందించడం వల్ల, పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. ఆపదలో ఉన్న కార్యకర్తలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ నాయకులకు కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని నాగేశ్వరరావు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారందరినీ స్వయంగా పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు. దుర్ఘటన అనంతరం పార్టీ నేతలపై కేసులు నమోదు చేయడం, అరెస్టు చేయడం నుంచి బెయిల్ వచ్చేంతవరకు పోలీసులు వ్యవహరించిన తీరు, దానికి నిరసనగా పార్టీ శ్రేణుల ఆందోళనలను కూడా లోకేష్ కి నాగేశ్వరరావు వివరించారు. వైసీపీ ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులకు భయపడవద్దని, న్యాయపరంగా ముందుకు వెళ్లి ప్రభుత్వాన్ని కోర్టులో దోషిగా నిలబెడదామని లోకేష్ గారు ధైర్యం చెప్పారు. అందుకు పార్టీ నుంచి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, కార్యక్రమాల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్న లోకేష్ , సమర్థవంతంగా పనిచేస్తున్నారంటూ నాగేశ్వరరావు ని అభినందిస్తూ మరింత దూకుడుగా ముందు కెళ్లాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో కందుకూరులో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్లాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వైసిపి కుట్రలను ఒక వైపు ఎదుర్కొంటూనే, మరోవైపు ప్రభుత్వ వైఫల్యా లను, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేలా ప్లాన్ చేసుకోవాలని లోకేష్ సూచించారు. త్వరలో యువగళం పేరుతో జరగనున్న లోకేష్ పాదయాత్ర పైనా చర్చించారు. లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామ పార్టీ నాయకుడు రాజవరపు మాలకొండయ్యఉన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వంను విజయవంతం చేయండి..

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని అమ్మపాలెం పంచాయతీ లోని బంగారక్క పాలెం, అమ్మపాలెం గ్రామాలలో శుక్రవారం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామని మండల వైసీపీ నాయకులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఉదయం 8.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బంగారక్కపాలెం గ్రామంలో ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమంకు స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డీ పాల్గొని గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లను వివరించనున్నారన్నారు. మండలం లోని జడ్పిటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు అన్ని గ్రామాల నుండి నాయ కులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అమ్మపాలెం గ్రామ పంచాయతీ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోవూరు మండలం సచివాలయం కన్వీనర్ వరగిరి ప్రసాద్‌కు వైసీపీ నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు జడ్పీటీసీ శ్రీలత భర్త కవర గిరి ప్రసాద్ మండలం సచివాలయాలకు కన్వీనర్ గా నియమితులు అయిన సందర్భంగా బుధవారం పలువురు వైసీపీ నాయకులు ఆయనకు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కోవూరు మండలం కో ఆప్షన్ సభ్యులు, మైనార్టీ సభ్యులు జుబేర్ బాషా, ఎంపీటీసీ తలపల వేణుగోపాల్, గంగవరం ఉప సర్పంచ్ గోదా మోషా, సచివాలయాల సిబ్బంది, పలువురు వైసీపీ నాయకులు శు భాకాంక్షలు తెలిపారు.

పెనుబర్తి క్రికెట్ పోటీలలో సచివాలయం ఎంప్లాయీస్ గెలుపు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని పెనుబర్తి గ్రామంలో టీడీపీ ఉపాధ్యక్షు డు ఎస్కె.కాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో ఈ బుధవారం సాయంత్రం రాపూరు మండల సచివాలయ ఎంప్లాయిస్ టీం, పెనుబర్తి సి టీం ఆడాయని, సచివాలయం టీం 6 వికెట్ల తేడాతో గెలిచిందని మొదట బాటింగ్ చేసిన పెనుబర్తి టీం 10 ఓవర్స్ కి 82 రన్స్ చేయగా సచివాలయం టీం 10 బాల్స్ మిగిలి ఉండగానే గెలిచారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎంప్లాయిస్ టీం కెప్టెన్ వల్లెపు నరేంద్ర, వైస్ కె.ప్టెన్ జడపల్లి రత్నయ్య ఇతర టీం మెంబర్స్ పాల్గొన్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పద్మనేని శ్యామ్ నిలిచారు.

రూరల్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట
వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి లోని శివారు ప్రాంతాల్లో మౌలిక వస తులు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధు లను మంజూరు చేస్తున్నామని వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొ న్నారు. రూరల్ నియోజకవర్గం పరిధిలోని టీచర్స్ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు పడు తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి పలువురు తెలియజేయడంతో నిధులను మంజూరు చేశారు. ఆ ప్రాంతంలో 20 లక్షల రూపాయల నిధులతో తాగునీటి పైప్ లైన్ పనులకు గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజక వర్గంను రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. శివారు ప్రాంతంలో అవసరమైన రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కూకటి ప్రసాద్, ఎఎంసి చైర్మన్ కూకటి హరిబాబు, సన్నపురెడ్డి సుబ్బారెడ్డి నాయకులు మన్నేపల్లి రఘు, జనార్ధన్, విజయమ్మ, అస్లాం, జమీర్, కరిముల్లా, జనార్దన్, సురేష్ పాల్గొన్నారు.

ఎపి యానాదుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: యానాదుల సంక్షే మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను నెల్లూరులో రాష్ట్ర వ్యవసా య శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ , ఎంఎల్ సి తదితర విషయాలను కాకాణి దృష్టికి తీసుకెళ్లగా, సిఎం, సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ మేకల శ్రీనివాస చక్రవర్తి, రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాకాని వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి బాపట్ల బ్రహ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవూరు సుబ్బారావు, రాపూరు కృష్ణయ్య, మలికి చెంచయ్య, మానికల వెంకటలక్ష్మి, కొమరగిరి సూరిబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు చెంబేటి ఉష, ఇండ్ల రమ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి పాముల కోటేశ్వరమ్మ, ఇండ్ల మల్లి, పుత్తూరు శ్రీనివాసరావు, చౌటూరు రమేష్, జిల్లా నాయకులు మానికల మురళి, ఈగ శ్రీనివాసులు యానాది గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు చలంచర్ల రవీంద్ర, యాత్రాసి మురళీకృష్ణ, శేఖరయ్య పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శులు క్రమశిక్షణతో మెలగాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాల క సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహ రిస్తూ క్రమశిక్షణగా మెల గాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 27/1 పోలీస్ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలని సూచిం చారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

నెల్లూరు జిల్లాలో యూరియా కొరతను పరిష్కరించాలి

విశాలాంధ్ర- నెల్లూరు: పురుగు మందుల షాపులలో అధిక మోతాదులో విషపూరితమైన పురుగుమందుల విక్రయాలను అరికట్టాలని జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్‌కు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు యూరి యా అందుబాటులో ఉందని చెబుతున్న వాస్తవానికి జిల్లాలో యూరి యా కొరత ఉందని, ఆర్.బి కేలలో సొసైటీలలో యూరియా దొరకక పోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద 80 నుండి 100 రూపాయల అదనంగా చెల్లించి రైతులు యూరియా కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు, వ్యవసాయ శాఖ అధికారుల శాస్త్రవేత్తల సలహాలు లేకుండా పురుగుమందుల షాపులలో పురుగుమందులు కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారస్తులు అధిక లాభార్జన కోసం అత్యధిక విషపూరితమైన పురుగు మందులను రైతులకు ఇస్తున్నారు. బిల్లులు లేకుండా రికగ్నైజ్డ్ బ్రాండెడ్ కంపెనీలు కాకుండా వ్యాపారస్తులు రైతు లకు అంటగట్టే పురుగు మందుల వలన ప్రజలలో ఆరోగ్య సమస్యలు తీసుకొస్తున్నాయి. సమాజ శ్రేయస్సు దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాలని రమేష్ జెసి కి విజ్ఞప్తి చేశారు. జెసి ని కలిసిన వారిలో ముప్పల రాంబాబు ఉడుత ప్రభాకర్ పెంట రామ మోహన్ రావు ఉన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి: శశికాంత్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారత మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు ఆదర్శమని కడప జిల్లా వైసీపీ నాయకులు డి.వి. శశి కాంత్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీరామ రాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు బి.వి.నగర్ లోని ట్రస్టు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి జరిగింది. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఈసందర్భంగా శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మొట్ట మొదటి భారతదేశ ఉపాధ్యాయురాలు నేటి మహిళా ఉపాధ్యాయురాలందరికి ఆదర్శమని వివరించారు.ఈకార్యక్రమంలో పేర్నపాటి శ్రీరామరాజు, నంద కృష్ణాచారి, యు.కిరణ్, ఓ. కిషోర్, కె.మహేష్, పి.రాజనరేంద్ర, సి. హెచ్.వినీత్ పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డిని కలిసిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముఖ్యమంత్రి కార్యా లయం పిలుపు మేరకు ముఖ్యమం త్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబం ధిం చిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డిని అభినందించి ఎమ్మెల్సీఎన్నికల్లో గెలుపు దిశగా కృషి చేయాలని సూచించారు.

ఘనంగా స్వామీ వివేకానంద జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్.సి.సి. నెల్లూరు లెఫ్టినెంట్ కామాండర్ కమాండింగ్ ఆఫీసర్ వినయ్ రామ చంద్రన్ ఆదేశాల మేరకు భక్తవత్సల నగర్ లోని కె.ఎన్.ఆర్.నగర పాలక ఉన్నత పాఠశాల అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. విజయ్ ప్రకాష్ రావు సౌజన్యంతో స్వామీ వివేకానంద 160వ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో పండ్లను పంపిణీ చేశారు. అనంతరం బి.వి.నగర్ నుంచి మూడు కిలో మీటర్లు ర్యాలీగా బయలుదేరి మినీ బైపాస్‌లో మాగుంట లే ఔట్ అనిల్ గార్డెన్స్‌లోని స్వామీ వివేకానంద విగ్రహం వరకు ఎన్‌సిసి కేడెట్లు ర్యాలీ నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు విజయ్ ప్రకాష్ రావు మాట్లాడుతూ వివేకానందన స్వామి ప్రపంచ యువతను జాగృత పరిచారని అలాంటి మహనీయుని అడుగుజాడల్లో యువత పయనించి నప్పుడే వారికి మనమిచ్చే నిజమైన ఘన నివాళి అని వారి సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంగళ రావు నగర్ లోని నగర పాలక ఉన్నత పాఠశాల ఎన్‌సిసి కేడెట్లు, అసోసియేట్ ఎన్సీసి ఆఫీసర్ సివి నాగరాజు, ధనలక్ష్మి అధిక సంఖ్యలో పాల్గొని స్వామీ వివేకానందుని ఘనంగా నివాళులర్పించారు.

శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో: వివేకానందుడు యువతకే కాకుండా ఈ ప్రపంచానికే ఆదర్శ ప్రాయుడని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. గురువారం ఉదయం నెల్లూరు లోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ నందు స్వామి వివేకానంద 160వ జయంతి ఘనంగా జరిగింది. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామరాజు మాట్లాడుతూ స్వామివివేకానంద రచనలు, భావాలు, సందేశాలు ఎందరికో స్ఫూర్తిని కలిగించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి. యు.సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వి ఎ న్ య ం వా లో: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో వర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, వర్శిటీ కాంట్రాక్టు అధ్యాప కుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.ఎం.సుందరవల్లి స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వర్శిటీ సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో వివేకానందుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.ఎం.సుందరవల్లి మాట్లాడు తూ భారతదేశ సౌభ్రాతత్వాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు స్వామి వివేకానంద అని అన్నారు. వర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులను కర్ణాటకలో జరిగిన జాతీయ సమగ్రతా క్యాంప్ కు పంపామని, అక్కడ రెండు విభాగాల్లో మన వర్శిటీ విద్యార్థులు పతకాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్.యూ రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, వర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.విజయానంద కుమార్ బాబు, వర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.సునీత, వర్శిటీ కాంట్రాక్టు అధ్యాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి, వర్శిటీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లూరు మినీ బైపాస్ రోడ్ లో: స్వామి వివేకానంద 160వ జయంతిని సామాజిక సమరసత వేదిక శ్రీ రామకృష్ణ వివేకానంద భావ ప్రచార సమితి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదూరు సత్యనారాయణ, జయప్రకాష్ కాకు మురళీధర్ రెడ్డి, బత్తెన సాయికుమార్ రెడ్డి, గోలి కేశవులు, దశయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మా లవేసి నివాళి ఘటించారు.

అనుమ సముద్రంపేట: స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు ఏఎస్ పేట శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో వివేకానంద చిత్రపటాన్ని ఉంచే పూలమాలలతో సత్కరించారు ఘనంగా నివాళు లర్పించారు. ఏయస్.పేట శాఖా గ్రంథాల యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, వెటర్నరీ సిబ్బంది, కాలేజీ విద్యార్థులు , న్యూమస్మాటిస్ట్ వాయిజ్ పాల్గొన్నారు.

తండ్రి పేరుతో ఫౌండేషన్ ప్రారంభం అభినందనీయం: మంత్రి

విశాలాంధ్ర -మనుబోలు: తన తండ్రి నారపరెడ్డి సీతారామరెడ్డి తనయుడు కిరణ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ ప్రారంభించడం అభినందనీయమని వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో వైకాపా మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ను మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి లాంఛనంగా గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ వివేకానందుని జయంతి యువజనోత్సవం సందర్భంగా మండలంలోని యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలననే మంచి ఉద్దేశంతో కిరణ్ కుమార్ రెడ్డి తన తండ్రి సీతారామిరెడ్డి పేరుతో ఫౌండేషన్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ రోజుల్లో డిగ్రీ అయిపోగానే చదువు అయిపోయిందని అనుకుంటారని కానీ వాళ్లలో ఉండే నైపుణ్యతను ప్రదర్శించినప్పుడే వారికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత బలమైన శక్తిగా ఎదిగేందుకు ఇలాంటి ఫౌండేషన్ లో ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం ఉందని అన్నారు.కిరణ్ రెడ్డి చేస్తున్న సేవలకు ఆయన తండ్రి సీతారామిరెడ్డి ఆత్మ కూడా శాంతిస్తుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగాలు అవకాశం వస్తే సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. తన అభివృద్ధికి సహకరించిన సర్వేపల్లి నియోజకవర్గ యువతకు బాధ్యతగా ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం తో పాటు విలేజ్ హెల్త్ క్లినిక్ కు శంకుస్థాపన చేశామన్నారు. ప్రతి పేదవాడికి కార్పొరేట్

ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు ఆనాడు రాజశేఖరరెడ్డి కృషి చేశారని, ఆయన బిడ్డగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అదే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.తమ గ్రామానికి విచ్చేసిన మంత్రి కాకానికి కిరణ్ రెడ్డి మేళతాళాలతో పూల వర్షం కురిపిస్తూ శాలువాకప్పి బొకే అందజేసి ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్రమ్మ, సర్పంచ్ జాంబవతమ్మ ,ఎం సాయి మోహన్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి,ఎడెం మల్లికార్జున్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శశి కుమార్ రెడ్డి, కాగితాలపూరు ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య యాదవ్, అంబటి శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరి రెడ్డి , తులసీరామ్ యాదవ్, సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కోకన్వీనర్ గుంజి రమేష్ ,అధికారులు తాసిల్దార్ సుధీర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డి ఈ చంద్రశేఖర్, ఏఈలు కార్తీక్, రవికుమార్ ,హౌసింగ్ ఎఈ రవికుమార్ ,ఏపీఎం రాజమ్మ ,ఏపీఓ వనజాక్షి, అన్ని శాఖ అధికారులు. మండల వ్యాప్తంగా వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.